నమస్తే తెలంగాణ

# నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

29 నవంబర్ 2023

పేజీలు 8


నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# సాయుధ దళాల్లో కొలువులు



**కేంద్ర బలగాల్లో 26,146 కానిస్టేబుల్ పోస్టులు**

**దేశసేవ చేయాలనే తపన ఉందా? మంచి జీత భత్యాలు, భరోసానిచ్చే కొలువు కోసం ఎదురు చూస్తున్నారా? పదోతరగతి పాసై, మంచి శారీరక దారుఢ్యం ఉందా? ఆలస్యం ఎందుకు మీ కోసమే ఈ సమాచారం. కేంద్ర సాయుధ దళాల్లో కానిస్టేబుల్ పోస్టుల కోసం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) విడుదల చేసిన కానిస్టేబుల్ (జీడీ) నోటిఫికేషన్ వివరాలు సంక్షిప్తంగా...**

## కేంద్ర బలగాల్లో..

- సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎస్), సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్), రైఫిల్‌మ్యాన్ (జీడీ), అస్సాం రైఫిల్స్‌లో కానిస్టేబుల్ పోస్టులు.

సీఏపీఎఫ్: బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ)

- **మొత్తం ఖాళీలు:** 26,146
- **పోస్టు:** కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ)
- **పేస్కేల్:** పే లెవల్-3 ప్రకారం రూ.21,700- 69,100/-

## ఎవరు అర్హులు?

**వయస్సు:** 2024, జనవరి 1 నాటికి 18- 23 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 2001, జనవరి 2 నుంచి 2006, జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

- ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

## విద్యార్హతలు

- గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి పదోతరగతి లేదా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.

## శారీరక ప్రమాణాలు

- పురుషులు- 170 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఛాతీ కనీసం 80 సెం.మీ, గాలి పీల్చినప్పుడు కనీసం ఐదు సెం.మీ. వ్యాకోచించాలి. ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి.
- మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

**నోట్:** కొన్ని వర్గాల వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎత్తు, బరువులో సడలింపు ఉంటుంది. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు

## ఎంపిక విధానం

- కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్, పీఎస్‌టీ/పీఈటీ, మెడికల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు.

## కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్

- పరీక్ష 80 మార్కులకు ఉంటుంది. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.
- పరీక్షలో నాలుగు భాగాలు ఉంటాయి. అవి.. పార్ట్ - ఏ, బీ, సీ, డీ
- పార్ట్ ఏలో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ నుంచి 20 ప్రశ్నలు - 40 మార్కులు
- పార్ట్ బీలో జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్ నుంచి 20 ప్రశ్నలు- 40 మార్కులు
- పార్ట్ సీలో ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్ నుంచి 20 ప్రశ్నలు- 40 మార్కులు
- పార్ట్ డీలో ఇంగ్లిష్/హిందీ నుంచి 20 ప్రశ్నలు- 40 మార్కులు
- ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్/హిందీతోపాటు తెలుగు తదితర పన్నెండు స్థానిక భాషల్లో ఇస్తున్నారు. అభ్యర్థి స్థానిక భాషలో పరీక్ష రాసుకునే సౌలభ్యం ఉంది.
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.25 మార్కులు కోత విధిస్తారు
- ప్రశ్నలు పదోతరగతి స్థాయిలో ఉంటాయి

## పీఎస్‌టీ/పీఈటీ

- కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా పీఎస్‌టీ/పీఈటీకి అభ్యర్థులను ఎంపిక చేస్తారు

## పీఈటీ

- పురుషులు 24 నిమిషాల్లో ఐదు కి.మీ పరుగెత్తాలి.
- మహిళలు ఎనిమిదిన్నర నిమిషాల్లో 1.6 కి.మీ దూరం పరుగెత్తాలి.

**పీఎస్‌టీ:** నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

**నోట్:** పీఎస్‌టీ/పీఈటీలో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. వీటితోపాటు విద్యార్హత, కులం, ఎన్‌సీసీ, తదితర సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేస్తారు.

| Force | Male | | | | | | Female | | | | | | Grand Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | SC | ST | OBC | EWS | UR | Total | SC | ST | OBC | EWS | UR | Total | |
| BSF | 735 | 467 | 1028 | 1025 | 1956 | 5211 | 138 | 83 | 199 | 181 | 362 | 963 | 6174 |
| CISF | 1506 | 974 | 2196 | 1086 | 4151 | 9913 | 164 | 103 | 244 | 125 | 476 | 1112 | 11025 |
| CRPF | 461 | 294 | 688 | 509 | 1314 | 3266 | 2 | 1 | 13 | 10 | 45 | 71 | 3337 |
| SSB | 103 | 45 | 125 | 94 | 226 | 593 | 16 | 1 | 6 | 0 | 19 | 42 | 635 |
| ITBP | 380 | 306 | 523 | 285 | 1200 | 2694 | 74 | 54 | 99 | 38 | 230 | 495 | 3189 |
| AR | 116 | 252 | 156 | 235 | 689 | 1448 | 3 | 0 | 3 | 15 | 21 | 42 | 1490 |
| SSF | 33 | 16 | 60 | 23 | 90 | 222 | 11 | 6 | 20 | 7 | 30 | 74 | 296 |
| TOTAL | 3334 | 2354 | 4776 | 3257 | 9626 | 23347 | 408 | 248 | 584 | 376 | 1183 | 2799 | 26146 |

SSC (Staff Selection Commission)

## ముఖ్య తేదీలు

- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: 2023, డిసెంబర్ 31
- ఫీజు చెల్లించడానికి చివరితేదీ: 2024, జనవరి 1
- కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్: 2024, ఫిబ్రవరి-మార్చిలో నిర్వహిస్తారు
- వెబ్‌సైట్: https://ssc.nic.in

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ